# BLOOD DONATION

Our college NSS unit organized blood donation camp in association with Govt. Hospital Vijayawada on 05-01-2022 at our college. Camp commenced at 9 a.m. 81 students and some staff members donated blood.NSS volunteers participated in the programme. Hospital doctor and staff supervised the camp. They appreciated the spirit of our students and motivated them to show the same in the future programme. Chairmen, Director, Principal, and other staff members attended the camp.

## రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడవచ్చు

గన్నవరం, జనవరి 4, రాజధాని న్యూస్: రక్తదానం చేయటం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని ప్రిన్సిపాల్ జి.వి.కె. ఎస్.వి.ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్ఎస్ విభాగం, విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఆపదలో ప్రాణాపాయ స్థితిలో రక్తం అందక నిత్యం అనేక మంది చనిపోతున్నారని, అలాంటి వారికి చేతనైనంత మేర రక్తదానం చెయ్యగలిగితే అదే దేవునికి సేవ చేసినట్లుగా భావించాలని అన్నారు. తమ కళాశాలలో ప్రతి ఏడాది రక్త దానాన్ని విద్యార్థులు చేస్తున్నారని చెప్పారు. బుధవారం 81 మంది రక్తదానం చేశారని, భవిష్యత్తులో మరింతమందికి ప్రాణాలు నిలుపుతామని హామి ఇచ్చారు. డా.పి.బి.మనూష, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారి శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం



ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషా రామా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, విజయవాడ ప్రభుత్వాసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాలకు చెందిన 81 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్త దానం చేశారు. వైద్యులు మనిష్, కోఆర్డినే టర్ శ్రీహరిబాబు ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. - **న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం**

Andhra Jyothi E-edition

# రక్తదానంతో ప్రాణదానం

**ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్**



రక్తదానం చేస్తున్న ప్రిన్సిపాల్ ప్రసాద్, విద్యార్థులు

**ఉంగుటూరు, జనవరి 5 :** అన్నిదానాలలో కెల్లా రక్తదానం మిన్న అని, రక్తదానంతో ఆపద లోవున్న వారి ప్రాణాలను కాపాడాలని తేల ప్రోలులోని ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవికెఎస్‌వి ప్రసాద్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కళాశాలలో బుధవారం రక్త దాన శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రసా ద్‌తో పాటు 81మంది విద్యార్థులు ఈ శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడు తూ సకాలంలో రక్తం అందక నిత్యం అనేక మంది చనిపోతున్నారని అలాంటివారికి రక్త దానం చేయటం ద్వారా కొంతమంది ప్రాణాలైనా కాపాడవచ్చునని పేర్కొన్నారు. తమ కళాశాల విద్యార్థులు ప్రతి ఏడాది రక్తదానం చేస్తున్నారని, అపోహల్ని విడనాడి, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. శిబిరంలో తనతోపాటు 81 మంది విద్యార్థులు రక్తదానం చేశారని, భవిష్యత్తులో మరింతమంది ప్రాణాలు నిలిపేందుకు కృషి చేస్తామని ప్రిన్సి పాల్ హామీ ఇచ్చారు. వైద్యాధికారిణి పి.బి.మని ష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీహరిబాబు, అధ్యాపకులు, వైద్యారోగ్యసిబ్బంది పాల్గొన్నారు.



# రక్తదానం చేయటం ఓ వరం

## -ప్రిన్సిపాల్ ప్రసాద్ స్పష్టం

**గన్నవరం జనవరి 05 (వార్తా ప్రభ ప్రతినిధి)** : ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ,అలా చేయటం ఓ వరంగా భావించాలని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జివికె వి ప్రసాద్ అన్నారు. బుధవారం ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల లో రక్తదానం శిబిరం జరిగింది. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రక్తం లేక ఆపదలో ఉన్న వారికి రక్త దానం చేయ్యటం ద్వారా వారి ప్రాణాలు కాపాడిన వారమవుతామని చేబుతూ అలాంటి వ్యక్తులుగా నిలవాలని పిలుపు నిచ్చారు. రక్తదానం చేయ్యగలిగితే దేవుని సేవ చేసినట్లేనన్నారు .ప్రతి ఎదాది తమ కాలెజీలో రక్తదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బుధవారం జరిగన శిబిరంలో 81మంది పాల్గొన్నారు.డాక్టర్ పి.జి మనష్మే .ఎన్.సి.సి ప్రోగ్రామ్ఆఫీసర్ దా శ్రీహరి బాబు తదితరులు పాల్గొన్నారు



l

